



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం — ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 165 | మంగళవారం 24 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 165 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 24 TUESDAY february 2026 | PAGES : 8 | Rs :2-00


## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత: కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం**



న్యూఢిల్లీ : మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

## ఏపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు: గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు**



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ స్జబెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ స్జబెక్టులకు, రెండో సంవత్సరం అన్ని స్జబెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.విద్యార్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్దులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్దులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్దులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

## ఆ విషయంలో బీఆర్ఎస్ ఫెయిల్ అయింది..

**జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం: కవిత**



హైదరాబాద్: బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు.కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు.జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు.సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు.నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వాలతో పని చేయించడం కోసమే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమిచ్చినా తీసుకోవాలని, కానీ పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు.త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ మీకోసం కొట్లాడే జాగృతి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఈ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం: డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి



వికారాబాద్ : రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్‌కు క్యారెక్టర్ లేదు.. డీఎంకేకు బుద్ధిలేదు: బీజేపీ

**తమిళనాడు ఎన్నికల వేళ పార్టీల 'వ్యక్తిగత' మాటల యుద్ధం**



హైదరాబాద్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార డీఎంకే, బీజేపీ కూటమి మధ్య మాటల యుద్ధం ముదిరింది. కోయంబత్తూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "మాకు నరేంద్ర మోదీ అంటే భయం లేదు. మోదీ తండ్రి వచ్చినా సరే మేము భయపడబోము" అని వ్యాఖ్యానించారు. టీవీలో మోదీ కనిపిస్తే ప్రజలు భయపడుతున్నారని, అదే సీఎం స్టాలిన్ కనిపిస్తే కొత్త పథకాలు వస్తాయని సంతోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలు 'తమిళనాడు వర్సెస్ ఢిల్లీ' మధ్య జరుగుతున్న పోరాటమని ఉదయనిధి అభివర్ణించారు.

**బీజేపీ రిటార్ట్..**

ఉదయనిధి వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తీవ్రంగా స్పందించారు. డీఎంకే పార్టీకి "నీతి, నియమం, బుద్ధి" లేవని మండిపడ్డారు. గత వారం 'ఏఐ సమ్మిట్'లో కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రస్తావిస్తూ.. "కాంగ్రెస్ వారు షర్టులు విప్పితే, వారి మిత్రపక్షమైన డీఎంకే బుద్ధిని విడిచిపెట్టింది" అని విమర్శించారు. ప్రధాని తల్లిదండ్రులను లక్ష్యం చేసుకోవడం డీఎంకే ఓటమికి సంకేతమని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించారు. డీఎంకే నేతలు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని, అందుకే ప్రధానిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. తమిళనాడులో ఈసారి బీజేపీ-అన్నాడీఎంకే కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బాల్క సుమన్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు కోర్టు మెట్లెక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయించిందని ఆరోపిస్తూ దాఖలైన బెయిల్ పిటిషన్‌పై ఈరోజు కోర్టులో కీలక విచారణ జరిగింది. అయితే, ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసు యంత్రాంగం గడువు కోరడంతో, న్యాయస్థానం తదుపరి వాదనలను రేపటికి వాయిదా వేసింది. ప్రస్తుతం ఆయన మంచిర్యాల జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్నారు.మున్సిపల్ ఎన్నికల వేళ క్యాతనపల్లిలో చెలరేగిన రాజకీయ సెగలే ఈ అరెస్టుకు ప్రధాన కారణమయ్యాయి. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థులు స్పష్టమైన మెజారిటీ సాధించినప్పటికీ, చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో అధికార పార్టీ ఆటంకాలు సృష్టించిందని సుమన్ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును, పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టడంతో ఆయనపై కేసులు నమోదై జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సుమన్ అరెస్టును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే బంద్ నిర్వహించడంతో రేపు కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# వ్యవసాయ కళాశాలలో 1965 -69 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 23: స్వాతంత్ర్యానికి పూర్వం స్థాపించబడిన బాపట్ల వ్యవసాయ కళాశాల నేటికీ తన విజయ పరంపరను కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం పూర్వ విద్యార్థులుగా తమకెంతో గర్వకారణంగా ఉందని కళాశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ డి.పాపిరెడ్డి అన్నారు. వ్యవసాయ కళాశాలలో 1965 - 69 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి సంఘం నిర్వహించిన ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ డైమండ్ జూబిలీ బ్యాచ్ గా తాము ఈ వేడుకలను ఐదవసారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళాశాలకు మొట్టమొదటిసారిగా ఒక మహిళ అసోసియేట్ డీన్ కావడాన్ని గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి కళాశాల దినదినాభివృద్ధిని, పురోగతిని కూలంకషంగా వివరించారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు పాత్ర చిరస్మరణీయమైనదని, తాము అభ్యసించిన విద్యకు వారు తీర్చుకునే రుణంగా దీనిని భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండియన్ బ్యాంకు, కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ ఎమ్.బి. నాగేశ్వర రావు, యూకో బ్యాంక్ చైర్మన్ వై.వేణు గోపాల్ రావు, సీనియర్ మేనేజర్ కె.కోటేశ్వర రావు, పి. వెంకటేశ్వర రావు, మస్తాన్ రెడ్డిలతో పాటు మొత్తం 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాపిరెడ్డి, జి.వెంకయ్య తమ సమ్మేళన లక్ష్యాలను వివరించారు. వీరు కుటుంబ సభ్యులతో పాల్గొనడం ఈ కార్యక్రమ విశేషం. 90 సంవత్సరాల వయసుగల పట్టాభిరామయ్య ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూర్వ విద్యార్థులు ఘన సన్మానాలను అందుకొని ఒకరినొకరు ఆత్మీయంగా జ్ఞాపికలతో అభినందించుకొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల యు.జి. చివరి సంవత్సరం అగ్రికల్చరల్ జర్నలిజం విద్యార్థులు 1965 బ్యాచ్ అలుమ్ని సభ్యులను కళాశాలతో వారికిగల అనుబంధాన్ని, అనుభవాలను ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకుని స్ఫూర్తిని పొందినట్లు తెలిపారు.

# వైభవంగా ఖాదర్ మస్తాన్, నిత్యానంద స్వాముల ఆరాధనా మహోత్సవం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 23: మండలంలోని పందిళ్ళపల్లి నందలి పాతూరులో గల శ్రీ నిత్యానంద స్వాముల మహనీయాశ్రమంలో శ్రీ చంద్రయోగి పీఠాధిపతులు ఖాదర్ మస్తాన్ స్వామి, నిత్యానంద స్వామి 77వ వార్షిక ఆరాధనా మహోత్సవం ఆదివారం శ్రీ నిత్యానంద స్వాములవారి శిష్య బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన పూజా దంపతులు ఆమంచి మహేష్ బాబు, గంగాభవాని, పల్లపోలు



నాగార్జున, నాగ దివ్యలచే ఉదయం అఖండ దీపారాధన, పూజలు జరిపారు. అనంతరం మీసాలవారిపాలెం ఆశ్రమ గురు భక్తులచే భజన కార్యక్రమములు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి పొగడదండ సుబ్బారావు, ఉత్తర పీఠాధికారి పొగడదండ హరిబాబులకు గురు పూజ జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పటన జరిపారు. రాత్రి శ్రీ ఖాదర్ మస్తాన్ స్వామి మహిళా కోలాట బృందంచే కోలాట ప్రదర్శన, గుర్రం నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూజా దంపతులు ఊరేగింపుగా స్వాముల వారికి గంధం సమర్పించారు. తదనంతరం ఖాదర్ మస్తాన్ స్వామి, నిత్యానంద స్వామి చిత్రపటాలతో గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు జరిపారు. చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ స్వాముల వారిని దర్శించి పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలకం సేఖర్, కొండపల్లి స్థానక నిరంజన్ బాబు, ఉల్చి రాధ, పార్వతి, పి. రాధ, వెంకాయమ్మ, నిత్యానంద స్వాముల శిష్య బృందం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# రక్షణ సైన్యం సమాధుల తోటను కాపాడండి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 23 :
బాపట్ల రక్షణ సైన్యం మండల పరిధిలో ఉన్నటువంటి రక్షణ సైన్యం సమాధుల తోట స్థలం, టిసోర్ట్ స్కూలు చిన్నపిల్లల ఖాళీ స్థలం రైల్వే శాఖకు మూడవ లైనుకు సంబంధించి సబ్ స్టేషన్ కొరకు రక్షణ సైన్యం సంస్థకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇందు నిమిత్తమై మండల నాయకులు మేజర్ వి.




ఏసుపాదం అధ్యక్షతన రక్షణ సైన్యం సంస్థలో పనిచేసే నాయకులు ఉద్యోగస్తులు, రక్షణ సైన్యం సంఘస్థులు అందరూ కలిసి సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరై తమ సంస్థకు చెందిన స్థలాన్ని మేము రైల్వే శాఖకు ఇవ్వలేమని జిల్లా ఇంచార్జీ డిఆర్ఓ కు అర్జీ సమర్పించడం జరిగింది. దాదాపు పట్టణంలో ఉన్నటువంటి రక్షణ సైన్యం సంఘాలకు సంబంధించిన వ్యక్తులు మరణించినప్పుడు ఆ సమాధుల తోటలోనే పూడ్చి వేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా డిఆర్ఓ కి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గేరా. బెనర్జీ మీనన్, డాక్టర్ కాగిత వరప్రసాదరావు, పళ్లెం జీవన్, కోపూరి రత్న ప్రసాద్, కాగిత సుధీర్, జోగి సుధీర్, దాసరి శ్యామ్ లివింగ్స్టన్,కాగిత సుందరదాస్, గేరా మణి భూషణ్, దేవరకొండ రాము, డాక్టర్ చార్వాక,మేకతోటి శరత్ రక్షణ సైన్యం వీరులు, మహిళలు స్థానిక సంఘ కాపరులు పాల్గొన్నారు.

# మోక్షానికి సోపానం శివారాధన



రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 23:
శివారాధన మోక్షానికి సోపానమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఒంగోలులోని ఇలింద్ర వారి వీధిలో గల శివ మందిరంలో శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల 16 రోజుల పండుగను పురస్కరించుకొని శివ సాక్షాత్కారంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు సోమవారం ప్రసంగించారు. శివరాత్రి మహోత్సవాలని నాలుగు విధాలుగా నిర్వహించుకోవచ్చని అన్నారు. రోజువారి శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రిగా జరుపుకోవచ్చని వివరించారు. మాఘ మాసంలో బహుళ చతుర్దశి రోజు మహాశివరాత్రిని జరుపుకుంటామని, శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణ, శివార్చన శ్రేష్టమైన మని అన్నారు. శివలింగం ఆవిర్భవించిన రోజునే శివరాత్రిగా జరుపుకుంటామని అన్నారు. శివనామం సంచిత, ప్రారబ్ద, ఆగామిక కర్మలను ధ్వంసం చేస్తుందని వివరించారు. విభూది ధారణ ఐశ్వర్యప్రధమని, రుద్రాక్ష ధారణ మోక్షప్రదమని అన్నారు. గత 56 సంవత్సరాలుగా శివ కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ముందుగా ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ అధ్యక్షులు ఇలింద్ర రాంబాబు, సభ్యులు ఇలీంద్ర లక్ష్మీనారాయణ గుప్త, ఇలీంద్ర శ్రీనివాస్, నల్లమల్లి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి సమస్యలు విన్నవించుకున్న 70 మంది అర్జీదారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 23:
చట్టపరిధిలో విచారించి నిర్ణిత గడువులోపు అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అర్జీ దారులకు భరోసా కల్పించారు. ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర పలు సమస్యలతో 70 మంది అర్జీదారులు పిజిఆర్ఎస్ కార్యక్రమానికి విచ్చేశారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలను విచారించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసానిచ్చారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా చట్టపరంగా విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులు అటవీ రాయబారులై వెలుగొందాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 23:
వ్యవసాయ విద్యార్థులు ఒక స్థిరమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిబద్ధతతో సాగితే వ్యవసాయ అటవీ రాయబారులుగా వెలుగొందుతారని, ఐ.సి.ఏ.ఆర్. సి.ఏ.ఎఫ్.ఆర్.ఐ. డైరెక్టర్ డా. ఏ.అరుణాచలం అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో స్థిరత్వం కోసం వ్యవసాయ అభివృద్ధిని ప్రోత్సహించే అడవుల పెంపకం అనే అంశంపై అతిథి ఉపన్యాసకులుగా పాల్గొన్న ఆయన పి.జి. పి.హెచ్.డి. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని అటవీ రహిత ప్రదేశాలలో చెట్లను పెంచడం ద్వారా 33% అటవీ విస్తీర్ణతను పెంపొందించవచ్చన్నారు. అటవీ సంరక్షకు సంబంధించిన రోగ నిర్ధారణ, అడవుల పెంపక రూపకల్పన విధానం మన దేశంలో అనుసరించబడుతుందని, ప్రపంచ వృక్ష గణాంకాల గురించి వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అతిథి ఉపన్యాసకులను పరిచయం చేసి వారి ప్రసంగ పాఠాన్ని విద్యార్థులు శ్రద్ధగా అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ విశ్వ విద్యాలయ వృక్షశాస్త్ర నిపుణులు డా.కె.ఎస్.రావు, డీన్ అఫ్ పి.జి. స్టడీస్ డా. ఏ.వి.రమణ, సేద్య విభాగ ప్రొఫెసర్ డా.కె.శ్రీనివాస రావు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 23:
ఇంటర్మీడియట్ పరీక్షలు స్థానిక బీబీహెచ్ జూనియర్ కాలేజీలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఆర్డీవో టీ. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. పరీక్ష ప్రాంభానికి అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. వారిని పోలీస్ సిబ్బంది తనిఖీ చేసి హాలులోకి పంపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ధైర్యం తెలిపి పంపారు. వేటపాలెంలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆర్డిఓ సోమవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి వివిధ గదులలో కలియతిరిగారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మొదటి పేపర్ తెలుగు, సంస్కృతం పరీక్షకు 374 మంది విద్యార్థులను గాను 17 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఎం. గంగాధర్ తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి బందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 23:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఎన్ఐడిడిసిపి – – నేషనల్ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పీహెచ్సీ పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్ లోపం స్థాయిని గుర్తించేందుకు విద్యార్థుల యూరిన్ నమూనాలను సేకరించడంతో పాటు విద్యార్థులు తమ ఇళ్లలో ఉపయోగిస్తున్న ఉప్పు నమూనాలను సేకరించి వాటిలో అయోడిన్ శాతం సరైన ప్రమాణంలో ఉందో లేదో పరీక్షలకు పంపనున్నారు. ఈ సందర్భంగా పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. శ్రీదేవి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గోయిటర్, మానసిక వికాస లోపం, శారీరక ఎదుగుదలలో ఆటంకాలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, చిన్న వయస్సులోనే సరైన పోషకాహారం తీసుకోవడం ముఖ్యమని తెలియజేశారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా అయోడిన్ కలిగిన ప్యాకెట్ ఉప్పునే వినియోగించాలని, నిల్వ చేసే సమయంలో తేమ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అయోడిన్ లోప సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు ఇలాంటి పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్లు జయరాజ్ మార్త, షేక్ గాలీబ్, పీహెచ్ఎన్ అంజని దేవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

## స్వర్ణ నంది 2026 అవార్డ్ పొందిన డా. మద్దిన ఏడుకొండలు




రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 23: సమాజ శ్రేయస్సు కోసం తనలోని ప్రజ్ఞ, ప్రతిభలతో కళ సాహిత్యంలను రంగరించి పౌరాణిక నాటక రూపంలో భారతీయ సంస్కృతిని ద్విగుణీకృతం చేస్తూ భవిష్యత్ తరాలకు నాటకరంగం ప్రాముఖ్యత, విశేషాలను, తెలుపుటకు విశేషంగా కృషిచేస్తున్న ఒంగోలు నేతాజీ కాలనీ నగరానికి చెందిన, ఆల్ ఇండియా కళా రంగం సభ్యులు డా. మద్దిన ఏడుకొండలు యాదవ్ కి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన ఆదర్శ కళానిలయం వారు ఫిబ్రవరి 22 ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్, ప్రసాద్ ఫిలిం లాబ్ లో జరిపిన తెలుగు టెలివిజన్ మరియు స్వర్ణ నంది 2026 అవార్డ్స్ ఫంక్షన్లో స్వర్ణ నందిని అందించి మరింత ఉన్నత స్థాయిలో గౌరవ ప్రతిష్ఠలు పొందాలని అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినిమా టీవీ ఆర్టిస్ట్ రాజేంద్ర, న్యూమరాలజిస్ట్ బి. దైవజ్ఞ శర్మ, తెలుగు టీవీ కపుల్స్ కర్రా నగేష్- ప్రీతినిగమ్, సీనియర్ నటులు డైరెక్టర్ అశోక్ రావు, విజయ్ యాదవ్, శృతి, నిఖిత చౌదరి, డా. చావల ప్రకాష్ ల చేతుల మీదుగా అవార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మద్దిన ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్నో కుటుంబాలను కళామతల్లి పోషిస్తుందని, ఎందరో తమలోని కళను ప్రదర్శిస్తూ మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. నాటక రంగంలో ఆదర్శ కళానిలయం ద్వారా స్వర్ణ నంది 2026 పొందడం చాలా సంతోషంగా ఉందని నాటక రంగాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేస్తూ అత్యుత్తమ కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆల్ ఇండియా కళారంగం ప్రతినిధులు డా. ఏడుకొండలును అభినందించారు.

## విజయవంతమైన ఉచిత కంటి శుక్ల నిర్ధారణ శిబిరం



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 23:
పవిత్ర భారత శాంతి సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నారై గుంటూరు హాస్పటల్ సహకారంతో మందలంలోని దేవాంగపురి నందలి బీవీ అండ్ బీఎన్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి శుక్ల నిర్ధారణ శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో డాక్టర్ పాలేటి ఆదిత్య పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో హాస్పటల్ కంటి సిబ్బంది, హెల్త్ క్యాంప్ మేనేజర్, పవిత్ర భారత శాంతి సేవా సమితి ప్రెసిడెంట్ రామతీర్థం తిమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ నాసిక భాస్కర్ రావు, కార్యదర్శి గుత్తి శ్రీదేవి, కోశాధికారి దామెర్ల ప్రకాష్ బాబు, స్థానిక ప్రయాణికం పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచవృత్తులకు సంక్షేమం అందించాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 23:
కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తి దారులు సంక్షేమానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సంక్షేమాన్ని అందించాలనే నినాదంతో బాపట్ల జిల్లా పంచవృత్తుల కన్వీనర్ నాయుడు ప్రతాపరెడ్డి జనవరి 10వ తేదిన వేటపాలెంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన పంచవృత్తుల నిశబ్ద సైకిల్ యాత్ర తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాలలో సాగి కమ్మరం వడ్రంగం కంచరి శిల్పి స్వర్ణకార వృత్తి దారులను కలుసుకుంటూ 44 రోజుల పాటు కొనసాగి ఆదివారం వేటపాలెంలో కామ్రేడ్స్ సోడిమ రంగయ్య, కట్టా గౌరీనాధం స్థూపాల వద్ద మౌనం పాటించి అంజలి ఘటించటంతో సైకిల్ యాత్ర ముగిసింది. ఈ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి వచ్చిన పంచవృత్తి దారుల రాష్ట్ర సంఘం సమన్వయ కర్త, వడ్రంగి, సైకిలిస్ట్ నాయుడు ప్రతాప్ రెడ్డిను వృత్తిదారులు ఆనందోత్సాహాలతో ఘనంగా సత్కరించారు. పంచవృత్తి దారులు సంఘం సమన్వయకర్త ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కులం మతం విభేదాలు మరచి వృత్తి దారులు ఐక్యంగా పని చేయాలన్నారు. 4000 కి.మీ వృత్తి దారులు ఆమోదం తెలిపిన ఈ సైకిల్ యాత్ర డిమాండ్స్ ను ముఖ్యమంత్రి కుప్పం పేషీలో డిప్యూటీ సిఎం పిఠాపురం చేబ్రోలు కార్యాలయంలో కూడా వినతి పత్రం ఇవ్వటం జరిగింది అని చెప్పారు. వృత్తిదారుల సంక్షేమానికి ఈ డిమాండ్స్ ను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమన హనుమంతు రావు, గాదె శ్రీను, జిడి మేస్త్రి, జగ్గారావు, మహేష్ బాబు, యస్ కె. సుభాని, యస్ కె. మున్నా, యస్ కె. లాల్, చింతా సామేలు, తాటికొండ సామేలు, బాబు మేస్త్రి, మంకెన యోహాను, పసుపులేటి శివ నాగు ప్రసాద్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## సమరశంఖం పోస్టర్లు ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం (చీరాల ), ఫిబ్రవరి 23: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఈనెల 25న విజయవాడలో నిర్వహిస్తున్న సమరశంఖం పోస్టర్లను చీరాలలోని ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసు వద్ద ఎస్ టి యు ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. పిఆర్సి, ఐఆర్, పెండింగ్ డిఏలు, సిపిఎస్ రద్దు వంటి మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని కోరుతూ 25న ఎస్టియు సమర శంఖం పేరుతో వేలాదిమంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తు చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని చీరాల ఎస్టీయూ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో చీరాల డివిజన్ ప్రతినిధులు ప్రభాకర్ రావు, ఏసురత్నం, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, కట్ట సుబ్బారావు, రాజకుమార్, జీవీ సుబ్బారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న బాపట్ల ఎంపీ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 23:
మండలంలోని తోటవారిపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సోమవారం లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీకి స్వాగతం పలికి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు,తెలుగు దేశం పార్టీ నాయకులు సాదు నాగేశ్వరావు, భోగిరి రామారావు, గవిని మణి కుమార్, నాగేష్, భోగిరి పృధ్వీ రాజ్, గవిని దుర్గ ప్రసాద్, నర్రా కొండలు, ఎరిచర్ల స్వామి దాస్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కవితకు ఏ వస్తువైనా అర్హమే




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 23:
మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు కుక్కపిల్ల అగ్గిపుల్ల హీనంగా చూడకు దేన్నీ కవితా మయమేనోయ్ అన్ని, ఆ దృష్టితోనే చీరాల కవులు రచించిన కవితల సమాహారమే "అనేక అడుగులు ఒక ప్రస్థానం" అనే సంకలన గ్రంథం అని రాష్ట్ర ఉగాది పురస్కార అవార్డు గ్రహీత వడలి రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం వేటపాలెం రైల్వే స్టేషన్ లో గల రోటరీ కమ్యూనిటీ హాల్లో ప్రోబస్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సంకలన గ్రంథంలో 41 మంది కవులు తమ కవిత ధారలతో సాహితీ ప్రియుల మనసులను దోచుకున్నారని అన్నారు. సత్రం మల్లేశ్వరరావు రచించిన మా జన్మభూమి మహనీయుల పుణ్యభూమి అనే కవిత లో" నాడు ఇక్కడ రాజులు మృగాలని వేటాడారు, నేడు ఇక్కడ ప్రజలు అజ్ఞానాన్ని వేటాడుతున్నారు, అని చెప్పటం ఎంతో సందర్భోచితంగా ఉన్నదని వివరించారు. రచయిత సజ్జా వెంకటేశ్వర్లు సారస్వత నికేతన్ గ్రంథాలయం వందేళ్ళయిన సందర్భంగా నూరేళ్ల నా ప్రేయసి కోసం అనే కవిత ను రచించారు. పుస్తక ప్రపంచానికి సొగసులుదిద్దిన దాన, చూడ చక్కని ప్రతిరూపమా సారస్వత నికేతనమా అని చెప్పటం పుస్తక ప్రియులను ఎంతో ఆకట్టుకుందని ఆయన వివరించారు. తాను రచించిన వాస్తవాల ముంగిట అనే కవిత లో కుటీర పరిశ్రమల కేంద్రమై చేనేత మగ్గానికి ప్రమాణమై సుధామ నగరం క్షీరపురిగా ఆనక చీరాల గా వెలసిల్లిందని వివరించారు. లక్ష్మీ దుర్గ రచించిన చీరాలకు చిరునామా అనే కవిత లో రామాపురం సుందర సముద్రతీరం, విహార యాత్రలకు సుమహారం, నాణ్యమైన జీడిపప్పుకి పెట్టింది పేరు వేటపాలెం, అవి లేకపోతే జరగదు ఏ శుభకార్యం అని చెప్పటం ఎంతో సముచితంగా ఉన్నదని తెలిపారు. ఈ సభకు ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు వలేటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు సుబ్బరామయ్య, కోశాధికారి కొసనం నాగమాంబ, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ అందే మురళి వరప్రసాద్, మువ్వల శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# దళిత సంఘాల ఆగ్రహం...

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 23 :
ఒంగోలులో దళిత సంఘాల ఆగ్రహం చింతపల్లి హరిబాబు అరెస్ట్ చేయాలి మాల జేఏసీ డిమాండ్ప్రకాశం జిల్లా మాలల జేఏసీ మరియు మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టంగుటూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ మాట్లాడుతూ, దళితులపై దాడి జరిగినప్పటికీ మాజీ మంత్రి ఆదిమాలపు సురేష్ స్పందించకపోవ డం బాధాకరమన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను ఉపయోగించి పదవులు పొందిన వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రోత్సహించడం సిగ్గుచేటని విమర్శించారు. అవసరమైతే రాష్ట్ర ఎస్సీ కమిషన్, హోంశాఖ మరియు హైకోర్టును ఆశ్రయించి చర్యలు తీసుకునే దిశగా ముందుకెళ్తామని హెచ్చరించారు.ప్రకాశం జిల్లా మాలల జేఏసీ అధ్యక్షులు కొప్పోలు కొండలరావు మాట్లాడుతూ, టంగుటూరు మండలంలో దళితులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబుపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దుగ్గిరాల పేర్రాజు మాట్లాడుతూ, తాను ఫిబ్రవరి 19న ఉదయం 11:30 గంటలకు కొందరు మిత్రులతో కలిసి సింగరాయకొండలోని మాజీ మంత్రి ఆదిమాలపు సురేష్ కార్యాలయానికి వెళ్లినట్లు తెలిపారు. వ్యక్తిగత విషయమై చర్చిస్తున్న సమయంలో టంగుటూరు రాజకీయాలపై మాట్లాడుతుండగా, అక్కడికి



వచ్చిన చింతపల్లి హరిబాబు తమ మాటల్లో జోక్యం చేసుకుని అనుచిత పదజాలంతో దూషిస్తూ, చొక్కా పట్టుకొని దాడి చేసి ప్రాణహానీ బెదిరింపులు చేసినట్లు ఆరోపించారు.వెంటనే నాయకులకు ఫోన్ ద్వారా సమాచారం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. అనంతరం తన సామాజిక వర్గానికి చెందిన వారితో చర్చించి సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.డిమాండ్లు:చింతపల్లి హరిబాబును వెంటనే అరెస్ట్ చేయాలి.టంగుటూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్ష పదవి నుండి మరియు పార్టీ నుండి తొలగించాలి.ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర, రిటైర్డ్ డీఈఓ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పికా మధుసూదన్ రావు, మాలల జేఏసీ సభ్యులు మేడిది రవి, లక్ష్మీనారాయణ, స్వర్ణ శ్రీహరి, నత్తల నాని, శాంతరావు, కె.వి. కృష్ణారావు, దేవరపల్లి చంద్రబాబు, బద్రి, సురేష్, మాల మహానాడు నాయకులు నత్తల క్రాంతి కుమార్, రాంబాబు, పూర్ణ వికాస్, దాసరి ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవముగా శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 23:
వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్ లో శ్రీ అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంతోచ్చరణలతో ఆదివారం ఉదయం 10 గంటల 18 నిమిషములకు ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవముగా జరిగినది. ఆలయం ప్రాంతం నుండి విగ్రహంతో భారీ ఊరేగింపు తోటి సమీప గ్రామాలలో, పురవీధులులో శనివారం ఊరేగింపు కార్యక్రమం భక్తులు సమక్షంలో ఘనంగా జరిగింది. దారిపొడుగున వేలాది మంది భక్తులు హారతులు కానుకలు ఇస్తూ సాధర స్వాగతం పలికినారు. కోలాట సమాజం వారిచే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, స్తోత్ర పారాయణం వంటి కార్యక్రమంలో జరిగినవి. అంతేకాకుండా ప్రతిష్టకు ముందు స్వామివారిని జలదివాసం, దాన్య దివాసం, శయ్యధివాసం వంటి పూజలు చేయడం జరిగినది. ప్రతిష్ట సందర్భంగా గణపతి పూజ చిందురు పూజ ఆకు పూజ, శని దోష, భయాలు తొలగే పూజ,స్తోత్ర పారాయణం నైవోద్యం చెల్లించే వంటి కార్యక్రమాలతో పాటు ప్రత్యేక హోమం కార్యక్రమం కూడా చేయడం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి దాతలు కోడూరి కిరణ్ కుమార్, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, దొగుపర్తి మల్లికార్జున రావు, చల్లా జనార్ధన రావు కుమారుడు, ఆక్వా ట్రేడర్స్ తిరుమల రావు కుమారుడు, కుటుంబ సభ్యులు ఈ ప్రతిష్టా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. వేదపండితుల మంత్ర ఉద్ధరణ తో , జై హనుమాన్ భక్తుల నినాదాలతో ఆలయ గర్భగుడిలో శ్రీ



అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనముగా జరిగినది చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు దర్శనము కొరకు వచ్చిన ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదములు, అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమలశెట్టి కోటేశ్వరావు, అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్, గుత్తి సురేష్, కర్ణ పోలయ్య, బండ్ల బాబు, శ్రీను, మాచర్ల వీర శివాజీ, అమరా మణి బాబు , దోగుపర్తి శ్రీనివాసరావు, దోగుపర్తి రాజేష్, దోగుపర్తి భీమయ్య, వెంకటేశ్వర్లు వెంకట్రావు బాచిన కిరణ్, పిచ్చుక భార్గవరావు, దేవన గంగాధర్ రావు, త్రినాథ్, మెకానిక్ శివ, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) ఫిబ్రవరి 23 : ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ గారు.గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మైనారిటీల సంక్షేమ పథకాల అమలు, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సవివరంగా చర్చించారునియోజకవర్గంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు అనంతరం ముస్తాక్ అహ్మద్ ని ఎమ్మెల్యే శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు

# సభను జయప్రదం చేయాలి : మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపు



రాయల్ జర్నలిజం ( మార్కాపురం)ఫిబ్రవరి 23 : ఈనెల 25వ తేదీ మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్ లోని సాయి బాలాజీ స్కూల్ ఎదుట ప్రాంగణంలో జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను దిగ్విజయం చేయాలని ఈరోజు మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద నిర్వహించిన మార్కాపురం పట్టణ మార్కాపురం మండల మరియు తర్లపాడు మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖ మాత్యులు సీనియర్ నాయకులు శ్రీదేవినేని ఉమామహేశ్వర రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు నాయుడు మార్కాపురం పట్టణానికి విచ్చేసినప్పుడు కని విని ఎరుగని రీతిగా స్వాగతం పలికి అదే రోజు అపూర్వ స్వాగతం మార్కాపురం జిల్లా ప్రకటిస్తానని వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సర కాలంలోని మార్కాపురం జిల్లాను ప్రకటించి తన మాట నిలబెట్టుకున్నారని ఇప్పుడు ఈ నెల 25వ తేదీ 12 గంటలకు చంద్రబాబు నాయుడు గారు మార్కాపురం విచ్చేస్తున్నారని మునుపెన్నడూ ఎరుగని రీతిలో ప్రజలు బయటికి వచ్చి అపూర్వ స్వాగతం పలకాలని తద్వారా రాబోయే కాలంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి మరియు మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రజలందరూ బయటకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆరోజు అందరూ సభకు స్వచ్ఛందంగా విచ్చేసి ముఖ్యమంత్రి తమ కృతజ్ఞతలు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు...

రాయల్ జర్నలిజం ( సి ఎస్ పురం) ఫిబ్రవరి 23 :
విద్యార్థినిల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్ట్ అధికారి అనిల్ కుమార్ దాసరిప్రకాశం జిల్లా జూ పురం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా ప్రాజెక్ట్ అధికారి అనిల్ కుమార్ దాసరి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల సౌకర్యాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఎగ్జామ్ హాల్‌లో సమాధానాల ప్రెజెంటేషన్ కీలకమని, ప్రశ్నలకు స్పష్టమైన, క్రమబద్ధమైన సమాధానాలు రాయాలని



తెలిపారు. సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం, మరియు ఒత్తిడి నియంత్రణపై దృష్టి పెట్టాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థులతో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు తీరును సమీక్షించి, ప్రతిరోజూ రివిజన్, మోడల్ పేపర్ల సాధన, గ్రాండ్ టెస్టుల ద్వారా లక్ష్య సాధన చేయాలని మార్గదర్శనం చేశారు.అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి, అన్ని వివరాలను సమయానికి నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య, ప్రభుత్వం అందిస్తున్న ఆహారం మరియు ఇతర సౌకర్యాలలో ఎటువంటి లోపాలు తలెత్తినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీ ద్వారా పాఠశాల పనితీరును మరింత బలోపేతం చేయాలని జిల్లా ప్రాజెక్ట్ అధికారి అనిల్ కుమార్ గారు తెలిపారు.

# 'మీకోసం '

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 23 :



' మీకోసం ' అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చెప్పారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ లోని ' గ్రీవెన్స్ ' హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లీనిక్ ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 341 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కళావతి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీజ్యోతి, మాధురి, జాన్సన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు భారీ ఏర్పాట్లు... వెలుగొండ ప్రాజెక్ట్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం...



రాయల్ జర్నలిజం (వెలిగొండ) ఫిబ్రవరి 23 :
ఈ నెల 25వ తేదీన గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపనకు విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది.వెలిగొండ ప్రాజెక్ట్ వద్ద హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వంటి ప్రతి అంశాన్ని జిల్లా అధికారులు సమగ్రంగా సమీక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ ఎటువంటి లోపాలు లేకుండా పర్యటన విజయవంతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.ఈ క్రమంలో లియర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రతి ఏర్పాటును స్వయంగా పరిశీలిస్తూ, అధికారులు మరియు పార్టీ నాయకులతో సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా కృషి చేస్తున్నారు.



# ఏపీలో పేదవారికి తీపికబురు.. ఏప్రిల్‌లో ఇళ్ల కేటాయింపు.. పూర్తి వివరాలివే

అమరావతి : ఏపీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణ్ 2.0 పథకం అమలు చేస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తుల్ని కూడా స్వీకరించారు.. మొత్తం 10.42 లక్షల మంది ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుల్ని పరిశీలిస్తోంది.. ఈ ప్రక్రియ మార్చి నెల వరకు ఉంటుంది. ఏప్రిల్ నెలలో కేంద్రం పేదలకు ఇళ్లు కేటాయించే అవకాశం ఉంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో కలిసి రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేస్తోంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణ్ 2.0 పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తుల్ని స్వీకరించారు. కేంద్రం ఏప్రిల్ నుంచి ఈ ఇళ్లను మంజూరు చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈపీఎంఏవై పథకం కింద మొత్తం 10.42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో కూడా సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం 8.29 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారు. స్థలంతో పాటుగా ఇంటి కోసం 2.13 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తేలింది. ఏపీ నుంచి పీఎంఏవై పథకంలో భాగంగా అందిన దరఖాస్తుల్లో 1.43 లక్షలమంది ఎస్టీలు, 2.16 లక్షల మంది ఎస్సీలు ఉన్నారు. అలాగే దివ్యాంగులు 4,965.. ఇతరులు 6.92 లక్షల మంది ఉన్నారు.ఏపీ ప్రభుత్వం ఇప్పటికే దరఖాస్తుల్ని పరిశీలించి తనిఖీలు నిర్వహించారు.. ఆమోదం కూడా తెలిపి కేంద్రానికి పంపారు. అయితే కేంద్రం ప్రస్తుతం ఆ దరఖాస్తుల్ని (మార్చి 3 వరకు) క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఏపీ నుంచి అందిన దరఖాస్తుల్లో.. 10.42 లక్షలలో 5.24 లక్షల్ని కేంద్రం మరోసారి పరిశీలన చేస్తోంది. అయితే వీటిలో 60వేల దరఖాస్తులు అనర్హులుగా తేల్చింది. పేదలకు అందించే ఈ ఇళ్లు రెండు విధాలుగా ఉన్నాయి. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందిస్తారు. స్థలం లేనివారికి 3 సెంట్లు ఇచ్చి ఇల్లు కూడా ఇస్తారు. ఈ రెండు విధాలుగా వివరాలను అధికారులు సేకరించారు.కేంద్రం ఈ దరఖాస్తుదారుల్లో అత్యంత పేదలకే ముందు ఇళ్లను మంజూరు చేయనుంది. దరఖాస్తుదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగానే ఈ ఎంపిక ప్రక్రియ ఉంటుంది. అంతేకాదు వితంతువులు, ఒంటరి మహిళలు, ఎస్టీ, ఎస్సీలు, బీసీలకు ప్రాధాన్యం ఇస్తారు. ఏపీ నుంచి అందిన దరఖాస్తుల్లో మొదటి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా (77,353) ఉంది. శ్రీకాకుళం జిల్లా (75,117) రెండో స్థానంలో నిలిచింది. అన్నమయ్య జిల్లా (68,508) మూడో స్థానంలో ఉంది. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లా (7433) నుంచి వచ్చాయి. 8 జిల్లాల నుంచి 50 వేలకు మించి దరఖాస్తులు వచ్చాయి.

## తిరుమలలో రూ.25 కోట్లతో ల్యాబ్.. ఫ్రాన్స్ నుంచి మెషిన్లు.. ఈజీగా కనిపెట్టొచ్చు



అమరావతి : తిరుమలలో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటవుతోంది.. ఈ మేరకు పనులు ముగింపు దశకు వచ్చాయి. 90శాతం పనులు పూర్తి చేయగా.. మార్చి నెలలో ప్రారంభిస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ ల్యాబ్‌లో అత్యాధునిక పరికరాలు, మెషిన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 60 రకాల ముడిసరుకుల నాణ్యతను పరీక్షించొచ్చన్నారు. రూ.25 కోట్లతో ఈ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నారు.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తిరుమల లడ్డూ వ్యవహారంపై వివాదం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేశారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై రాజకీయంగా దుమారం రేగింది.. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో కల్తీకి చెక్ పెట్టేందుకు అత్యాధునిక ఫుడ్ ల్యాబరేటరీని అందుబాటులోకి తీసుకొస్తోంది. తిరుమల శ్రీవారి భక్తులకు సురక్షితమైన, నాణ్యమైన ప్రసాదాలు, ఆహారం అందించేందుకు ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మార్చిలో ఈ ల్యాబ్ ప్రారంభిస్తామని ప్రకటించారు.రూ.25 కోట్లతో ల్యాబ్ ఏర్పాటవుతోందని.. 90శాతం పనులు పూర్తయ్యాయన్నారు మంత్రి సత్యకుమార్. అత్యాధునిక పరికరాలు, యంత్రాలతో సిద్ధం చేస్తున్నామన్నారు. తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి నుంచి జీడిపప్పు, కిస్మిస్, బాదంపప్పు, శనగలు, చక్కెర, యాలకులు, పసుపు, కారం వంటి 60 రకాల ముడిసరుకుల నాణ్యతను పరీక్షిస్తారన్నారు. ఈ ల్యాబ్‌లో రూ.3.5 కోట్లతో ఈ-టంగ్ అండ్ ఈ-నోస్ మెషిన్లు అందుబాటులో ఉంటాయని.. ఇవి నెయ్యి నాణ్యతను పసిగడతాయన్నారు. వీటిని ప్రత్యేకంగా ఫ్రాన్స్ నుంచి తీసుకొచ్చి ఏర్పాటు చేస్తున్నామని.. మే తర్వాత నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు2024 అక్టోబరు 8న ఢిల్లీలో ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆరోగ్యశాఖ ఒప్పందం చేసుకుందని.. ఈ ల్యాబ్ కోసం రూ.25 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ల్యాబ్ కోసం టీటీడీ తిరుమలలోని పిండిమిల్లు ఆవరణలోని పాత భవనాన్ని కేటాయించారన్నారు. ఈ ల్యాబ్‌లో ఏర్పాటు చేసే యంత్రాల ద్వారా ఆహార పదార్థాలు, ప్రసాదాల్లో 200 రకాల పురుగు మందుల అవశేషాలను గుర్తించే సామర్థ్యం కూడా ఉంటుందన్నారు. టీటీడీ జలప్రసాదాలను కూడా ఈ ల్యాబ్‌లో పరీక్షించొచ్చన్నారు. ఈ ల్యాబ్‌లో మొత్తం 50 రకాల పరికరరాలు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాదు మొత్తం 40 మంది ఉద్యోగులను ఈ ల్యాబ్ నిర్వహణ కోసం అందుబాటులో ఉంటారన్నారు. త్వరలోనే ఈ ల్యాబ్ నిర్వహణపై వైద్య ఆరోగ్యశాఖ, టీటీడీ ఒప్పందం చేసుకుంటుంది అన్నారు. తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్ల నుంచి అనుకుంటున్నారు.. మొత్తానిక మార్చిలో ప్రారంభించనున్నారు.

## ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ రిటైర్మెంట్ వరకు సస్పెన్షన్‌లోనే.. ఉత్తర్వులు జారీ

అమరావతి : ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను మరోసారి పొడిగించింది. ఈ నెల 24తో ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఈ నెల 18న సమావేశమైన రివ్యూ కమిటీ.. సస్పెన్షన్‌ను పొడిగించింది. జూన్ 30 వరకు సస్పెన్షన్ పొడిగించింది (ఆయనపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్ పూర్తయ్యే వరకూ లేదా పదవీ విరమణల్లో ఏది ముందైతే అప్పటి వరకూ సస్పెన్షన్). ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 24తో ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో.. ఈ నెల 18న రివ్యూ కమిటీ భేటీ అయ్యింది. ఈ మేరకు అందుకు అనుగుణంగా మరోసారి ఆ గడువును పొడిగించారు.. సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. పీవీ సునీల్ కుమార్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్ నమోదయ్యాయి.. అవి తొలగేంతవరకు లేని పక్షంలో జూన్ 30న పదవీవిరమణ చేసే వరకూ.. ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ సునీల్‌కుమార్‌పై సస్పెన్షన్ తొలగిస్తే.. ఆయనపై ఉన్న కేసులో విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తారుమారు చేసే ప్రమాదం ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారట. ఏపీ ప్రభుత్వం 2025 మార్చి 2న పీవీ సునీల్‌కుమార్‌ను మొదటిసారి సస్పెండ్ చేసింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా విదేశాలకు వెళ్లారన్న అభియోగాలు ఉన్నాయి.. అందుకే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లినందుకు సస్పెండ్ చేయగా.. అది కొనసాగుతోంది. 2025 ఆగస్టు 28 వరకూ..ఈ ఏడాది ఫిబ్రవరి 24 వరకూ మరోసారి సస్పెన్షన్ పొడిగించారు. అలాగే అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం, రఘురామకృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. అలాగే సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై సునీల్‌కుమార్ వ్యాఖ్యలు చేసిన అంశంపై నివేదిక



ఇంకా సమర్పించలేదు.గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజుపై నమోదైన కేసులో సీఐడీ అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకుంది. అయితే ఆ సమయంలో చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదుతో కేసు నమోదైన సంగతి తెలిసిందే. పీవీ సునీల్ కుమార్ ఈ కేసులో విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. అలాగే అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపుల అంశంలో కూడా రఘురామ పీవీ సునీల్‌కుమార్‌పై ఫిర్యాదు చేశారు.. ఈ కేసులో ఏసీబీ విచారణ జరుగుతోంది. మొత్తం మీద పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ఏపీ ప్రభుత్వం మరోసారి పొడిగించింది.

## 'ప్రసాద్' పరిధిలోకి కాణిపాకం ఆలయం.. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన



అమరావతి : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కాణిపాం వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ వైభవాన్ని తెలుసుకుంటూ, ఆధ్యాత్మిక వాతావరణంలో కొంత సేపు సమయం గడిపారు. స్వామివారి దర్శనం తర్వాత పండితులు ఆశీర్వదించి.. స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు,జ్ఞాపిక అందించారు. అయితే కాణిపాకం ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రసాద్ పథకం పరిధిలోకి ఆలయాన్ని తీసుకెళ్లి నిధులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ సహకారంతో ఏపీ దూసుకెళుతోందన్నారు.చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి సంబంధించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీపికబురు చెప్పారు. కాణిపాకం ఆలయాన్ని కేంద్రం సాయంతో అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న 'ప్రసాద్' పథకం ద్వారా నిధులు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. రామ్మోహన్ నాయుడు ఆదివారం కాణిపాకం గణపయ్యను దర్శించుకున్నారు.. కేంద్రమంత్రితో పాటుగా మాజీ ఎంపీ గల్లా జయదేవ్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు స్వామిని దర్శించుకున్నారు. అంతకముందు కేంద్రమంత్రికి కాణిపాకం ఆలయంలో.. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఆలయ కమిటీ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచలకిషోర్ ఘన స్వాగతం పలికారు. దర్శనం తర్వాత వేదాశీర్వాద మండపంలో ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు,జ్ఞాపికను అందజేశారు. అనంతరం కేంద్రమంత్రి కీలక ప్రకటన చేశారు.కేంద్రం దేశవ్యాప్తంగా పర్యాటక, ఆలయాల అభివృద్ధి కోసం ప్రసాద్ పథకాన్ని తీసుకొచ్చిందని.. కాణిపాకం ఆలయాన్ని కూడా ప్రసాద్ పథకం కిందుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈ నిధులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయొచ్చన్నారు. భవిష్యత్తులో కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కేంద్రం సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కాణిపాకం ఆలయానికి 25 ఏళ్ల క్రితం వచ్చానని.. తన మనసులో ఉన్న గణపయ్య ఆలయానికి.. ప్రస్తుతం ఉన్న ఆలయానికి చాలా తేడా ఉందన్నారు.కాణిపాకం ఆలయానికి దగ్గర్లో ఉన్న నేషనల్ హైవేలో పనులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వేగవంతం అయ్యాయన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. ప్రధాని మోదీ సహకారంతో బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీర్చిదిద్దారన్నారు. ఏపీ ప్రపంచంలోని పెట్టుబడులకు కేంద్రంగా మారిందని.. ఏఐ వంటి పెద్దపెద్ద డెటా సెంటర్లు, క్వాంటమ్ వ్యాలీ టెక్నాలజీకి గొప్ప వేదికగా మారిందన్నారు రామ్మోహన్ నాయుడు. కేంద్రమంత్రి ప్రకటనతో కాణిపాకం ఆలయానికి త్వరలోనే తీపికబురు వస్తుందని.. ప్రసాద్ పథకం కింద అభివృద్ధి ఖాయం అంటున్నారు.


## వైఎస్సార్‌సీపీలో చేరడం లేదు.. వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్



అమరావతి : వంగవీటి మోహనరంగా కుమార్తె ఆశాకిరణ్ పొలిటకల్ ఎంట్రీపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. ఆమె ఏ పార్టీలో చేరబోతున్నారనే ఉత్కంఠ కనిపిస్తోంది. అయితే ఆమె వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. మార్కాపురం జిల్లాలో పర్యటించిన ఆమె.. తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. తాను వైఎస్సార్‌సీపీలో చేరడం లేదు అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో వంగవీటి కుటుంబం గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. వంగవీటి మోహనరంగా కుటుంబం నుంచి కుమారుడు రాధాకృష్ణ రాజకీయాల్లో ఉన్నారు. అయితే ఇటీవల రంగా కుమార్తె ఆశాకిరణ్ కూడా రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని భావిస్తున్నారు. కొంతకాలంగా ఆమె రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు.. పొలిటికల్ ఎంట్రీ ఖాయం అని చెబుతున్నారు. ఏ పార్టీలో చేరతారనేది క్లారిటీ ఇవ్వలేదు.. సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వచ్చాయి. ఏ పార్టీలో చేరేది వంగవీటి ఆశాకిరణ్ ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. సోషల్ మీడియాలో కొంతమంది వంగవీటి ఆశాకిరణ్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు ప్రచారం చేస్న్?న్నారు. అయితే తాను వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఆశాకిరణ్ స్పందించారు.సోషల్ మీడియా వేదికగా తాము వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు వంగవీటి మోహనరంగా కుమార్తె ఆశాకిరణ్. ఆమె మార్కాపురం జిల్లాలోని చారిత్రక కంభం చెరువును సందర్శించారు. అనంతరం పొలిటికల్ ఎంట్రీతో పాటుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు కొంతమంది కావాలనే పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తున్నారు అన్నారు. తాను రాష్ట్రవ్యాప్తంగా రాధా, రంగా మిత్రమండలిని ఏకతాటిపైకి తెచ్చి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాను అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చేందుకు సమయం ఉందన్నారు ఆశాలత. తాను ఏ నిర్ణయం తీసుకున్నా అభిమానుల అభిప్రాయం మేరకే ఉంటుందని తేల్చి చెప్పారు ఆశాకిరణ్.తన తండ్రి వంగవీటి రంగా పేదల కోసం జీవించారని.. వారి కోసమే ప్రాణత్యాగం చేశారని పలు సందర్భాల్లో ఆశాకిరణ్ తెలిపారు. తన తండ్రి రంగా వారసత్వాన్ని కొనసాగించేందుకు తాను ప్రజల్లోకి వస్తున్నాను అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తాను పర్యటిస్తానని.. బీసీలు, విద్యార్థుల్ని కలిసి రాధా రంగా మిత్రమండలిని మరింత బలోపేతం చేస్తానన్నారు. మొత్తానికి వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్ పొలిటికల్ ఎంట్రీపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఏ పార్టీలో చేరేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు అంటున్నారు. తాము వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు సోషల్ మీడియా వేదిక జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దు అంటున్నారు.

## ప్రభుత్వ స్కూల్‌లో సీటొస్తే ఇంటర్ వరకు ఇంగ్లీష్ మీడియం చదువు పూర్తిగా ఉచితం.. దరఖాస్తు చేస్కోండి

అమరావతి : ఏపీలో మోడల్ స్కూళ్లలో ఆరో తరగతిలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. అర్హులైన విద్యార్థులు విద్యాశాఖ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థులు 2025-26లో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ పొంది ఉండాలి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి చదువును అందించేందుకు ఆదర్శ పాఠశాలలను (మోడల్ స్కూల్స్) ఏర్పాటు చేసింది. ఇంగ్లీష్ మీడియంలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు బాలబాలికలకు అత్యుత్తమ విద్యను ఉచితంగా అందిస్తారు. ఆ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలు చేపట్టారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారంతా సమీపంలోని ఆదర్శ పాఠశాలలలో ఈ నెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్స్) అడ్మిషన్ల కోసం రాత పరీక్ష నిర్వహించి.. మార్కుల ఆధారంగా రిజర్వేషన్ల ప్రాతిపదికన ప్రవేశాలు (ఆరో తరగతిలో 80 నుంచి 100 మంది విద్యార్థుల వరకు) ఉంటాయి.2024-25, 2025-26 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వం, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివి ఉన్నవాళ్లు అర్హులు. అది కూడా 2025-26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ పొందిన వాళ్లు అడ్మిషన్లకు అర్హులు. పరీక్షకు సంబందించి.. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125 ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించాలి. అంతేకాదు విద్యార్థులు మార్చి 31 వరకు www.csc.ap.gov.in వెబ్‌సైటులో కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఫీజు చెల్లించగానే ఓ నంబర్ కేటాయిస్తారు.. దాని ఆధారంగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఏపీలో ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కోసం




12/04/2026న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షల్ని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తారు. ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్‌లో ప్రశ్నాపత్రాలు ఆబ్జెక్టివ్ టైపులో ఉంటాయి. ఓసీ, బీసీ విద్యార్థులకు 35 మార్కులు.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు సాధిస్తే అర్హులు. మరిన్ని వివరాలకు దగ్గరలోని ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్, ఎండీవో ఆఫీసుల్లో సంప్రదించాలని అధికారులు సూచించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# India Loses Crucial Game in T20 WC: What's Next?




India has been one of the strong favourites to win the ongoing T20 World Cup, but the performance last night against South Africa has been very pathetic. India ended up losing the game to South Africa by a massive merchant of 76 runs.In a surprising and heavy defeat at the ICC Men's T20 World Cup 2026 Super Eight match, South Africa beat India by 76 runs ending the defending champions' unbeaten run in T20 World Cup matches.South Africa posted a competitive total of 187 for 7 after choosing to bat first. David Miller scored a quick 63, well supported by Dewald Brevis (45) and Tristan Stubbs (44 not out), giving the Proteas a solid platform.In reply, India's batting line-up collapsed under pressure, being bowled out for just 111 in 18.5 overs. Shivam Dube was the top Indian scorer with 42, but the rest of the batting order failed to build partnerships. South African bowlers Marco Jansen (4 / 22) and Keshav Maharaj (3 / 24) were particularly effective.The margin of defeat marked India's biggest loss by runs in T20 World Cup history and snapped their 12-match winning streak in the tournament. After the game, Indian captain Suryakumar Yadav promised the team would bounce back stronger, reflecting on a disappointing night but keeping hopes alive for the remaining Group matches.This setback means India now faces added pressure in their upcoming Super Eight games to secure a spot in the semi-finals.

# The Indian Domination: All Major Big Companies Under Dominance!

For many decades, now the kind of significance that the Indian community has been enjoying at the top leadership level at global companies is a major topic of discussion. This is again on display, if you look at the fact that some of the biggest companies in the globe are running after Indian talent to lead their respective departments.More than twenty global giants are now being led by CEOs of Indian origin, showing the growing influence of Indian talent on the world stage. From technology and finance to healthcare and consumer goods, Indian leaders are heading some of the most powerful organizations across industries.At the forefront is Alphabet Inc. and Google, led by Sundar Pichai. Microsoft is guided by Satya Nadella, while YouTube is headed by Neal Mohan. In the software space, Adobe Inc. operates under Shantanu Narayen, and IBM is led by Arvind Krishna.Beyond tech, World Bank Group is headed by Ajay Banga. In cybersecurity, Palo Alto Networks is led by Nikesh Arora. Companies like Novartis, Micron Technology, Honeywell, FedEx, Chanel, and Procter & Gamble are also led by Indian origin executives.This remarkable trend highlights how Indian education, global exposure, and leadership skills are shaping the future of international business at the highest level.

# How Can Actors Makers Survive Against AI?

It is an established fact that artificial intelligence is starting to take over the major sectors across the globe, and it has already started its action on the software industry. It appears that industry is also not safe from this, and the same is to be understood if you look at the latest statement from Hollywood actor, Matthew McConaughey.After Mat thew McConaughey openly warned that AI could replace Hollywood actors, the conversation around copyright has become urgent.His point was simple and direct. AI is already capable of recreating an actor's face, voice, and expressions at a fraction of the cost. If a studio can generate a digital version of a star for twenty thousand dollars



instead of paying twenty million, the financial incentive is obvious.This is why actors should strongly consider copyrighting and legally protecting their likeness, voice, image, and past performances. There is simply too much money flowing into artificial intelligence for the industry to slow down. Technology companies and studios will continue experimenting, whether artists are prepared or not.We have already seen automation hit factory workers. Then office employees felt the impact through software and algorithms.Now creative professionals are entering the same phase. Many believed acting and other creative fields were safe because they depend on human emotion and personality. AI is now challenging that belief.By securing legal rights over their identity and negotiating strict digital usage clauses in contracts, actors can protect themselves from unauthorized replication. The future will likely include AI in filmmaking. The key question is whether actors control their digital doubles or lose ownership of them entirely.


# US In Shutdown: No Entry Into United States?

This is already known that the Donald Trump administration has been very volatile when it comes to United States shut down. There have been several instances of the United States, government and administration temporarily shutting down.The statement means that because of a partial government shutdown in the United States, some airport security programs are temporarily affected. A government shutdown happens when Congress does not pass a funding bill, so certain federal agencies do not receive money to continue full operations.In this case, the Department of Homeland Security is impacted. This department oversees airport security and border control. As a result, services related to TSA PreCheck and Global Entry are being paused at some airport enrollment centers.TSA PreCheck is run by the Transportation Security Administration. It allows approved travelers to go through airport security faster without removing shoes, belts, or




laptops.Global Entry is managed by U.S. Customs and Border Protection. It helps international travelers re enter the United States more quickly using automated kiosks.Because of the shutdown, new applications, in person interviews, and some renewals for these programs may be delayed or temporarily stopped at certain airports. However, people who already have active TSA PreCheck or Global Entry memberships can still use their benefits for travel.The bigger issue is that federal workers connected to these programs may be furloughed or working without pay until funding is restored. This creates delays and inconvenience for travelers. Once the government passes a funding bill and agencies reopen fully, these services are expected to resume as normal.

# Beware Of Income Tax Messages: Don't Fall in Trap!





The degree of income tax frauds that have been happening in the recent past involving fake accounts is beyond measure. Now it has reached a point where people have started to trap victims using fake refunds claims of upto Rs 1.5 lakh.A recent report by highlighted a shocking income tax refund scam where a taxpayer lost Rs 1.5 lakh after responding to a fake refund message. The fraud began with a message claiming that the person's income tax refund was delayed and required immediate action. The message included a link that looked official and convincing.When the taxpayer clicked the link, it redirected to a fake website designed to look like the government portal. The victim was asked to enter sensitive details such as PAN number, bank information, and one time passwords. Once these details were shared, the scammers quickly accessed the bank account and withdrew money.The Income Tax Department has warned citizens that it does not send refund links through random messages or ask for confidential details like passwords, OTPs, or bank information over SMS or email. Officials have urged taxpayers to stay alert, especially during the refund season when many people are expecting money.To stay safe, always type the official income tax website address directly into your browser instead of clicking on links. Never share OTPs or banking details with anyone. If you receive a suspicious message, report it immediately and verify refund status only through the official portal.

# Beware Indians: Leave That Country Immediately!




The Indian embassy has warned all the Indian nationals to immediately leave certain parts of Mexico due to the ongoing conflict in the North American country. Here is a look into the story behind the same.The Embassy of India in Mexico on Monday issued an urgent safety advisory for Indian nationals living in Mexico after escalating violence erupted following the death of Nemesio Oseguera Cervantes, widely known as “El Mencho”, the head of the Jalisco New Generation Cartel (CJNG).The advisory, posted on the embassy’s official X account, warned Indians in several states to shelter in place, stay vigilant, and avoid unnecessary travel or crowds amid reports of ongoing criminal activity, security operations, and road blockages.The alert specifically mentioned areas of Jalisco including Puerto Vallarta, Chap ala and Guadalajara, parts of Tamaulipas including Reynosa, as well as regions of Michoacán, Guerrero and Nuevo León where unrest has spread. Nationals were advised to monitor local media for updates, follow directions of local authorities, keep family and friends informed about their whereabouts, and contact local emergency services by dialing 911 in urgent situations. The embassy also shared its consular helpline number for assistance.The violent backlash began on Sunday after Mexican security forces killed El Mencho during a major military operation in Jalisco State, a stronghold of the CJNG. Within hours, cartel affiliates retaliated across multiple states by setting vehicles on fire, blocking highways and clashing with law enforcement, prompting other foreign missions, including the U.S. and Canadian embassies, to issue similar shelter-in-place warnings to their citizens.The unrest underscores the challenges Mexico faces in combating powerful criminal groups, even as authorities pursue high-profile targets.

## Hyderabad Drunk Driving Problem: When Will It Stop?




Hyderabad has been facing a pretty significant challenge when it comes to controlling the drunk driving incidents, and this is again on display as the city has witnessed an organising number of such reportings over the last couple of days .More than 700 motorists were booked for drunk driving across Hyderabad and Cyberabad during a two day special enforcement drive carried out on February 20 and 21.The crackdown was led by the Hyderabad Traffic Police, which intensified night checks at key junctions, pubs corridors, and accident prone stretches. According to officials, 492 motorists were caught in Hyderabad alone for driving under the influence of alcohol.Among those booked, the majority were two wheeler riders. A total of 412 cases were registered against two wheelers, showing that bike riders formed the largest group of offenders.In addition, 29 three wheelers and 51 four wheelers were also caught during the drive. A few other vehicle categories were included in the total count as well.Authorities stated that all offenders will be produced before the court, and strict penalties will be imposed as per law. Repeat offenders may face harsher punishment, including possible suspension of driving licences.Traffic police officials reiterated that drunk driving remains one of the leading causes of fatal road accidents. They urged citizens to act responsibly and avoid getting behind the wheel after consuming alcohol.The special drive is part of an ongoing effort to improve road safety and reduce accident related deaths in the city.

## Whats AI Washing? Why Companies Firing Employees?




It is already known that several global companies have started to fire employees at a very aggravated pace in the recent months. Now this clarified by ChatGPT chief and AI revolutionist, Sam Altman as he spoke about AI washing and its consequences. Many companies today are quietly reducing their workforce and presenting it as an AI driven transformation. This trend is increasingly being called AI washing.AI washing happens when a company claims that artificial intelligence is the main reason for layoffs, restructuring, or cost cutting, even when the real motive may simply be to reduce expenses or improve short term profits.By framing job cuts as part of an inevitable AI revolution, companies shift the narrative. Instead of saying “we are downsizing to save money,” they say “AI is automating these roles.” It sounds innovative rather than harsh.In some cases, AI truly is changing workflows. Tools that automate customer support, data entry, content generation, or coding assistance are reducing the need for certain repetitive roles. But critics argue that not every layoff labeled as AI driven is actually caused by AI.Sometimes companies use the AI story to please investors, boost stock prices, or signal that they are modern and future ready.This creates fear in the workforce. Employees feel replaced by machines even when the technology may not fully justify the cuts. It also raises ethical questions about transparency and corporate responsibility.AI washing reflects a larger shift in how technology narratives are being used in business strategy. The real debate is not just about AI replacing jobs, but about how honestly companies communicate change.


## T20 WC Effect: Ahmedabad Stadium Must Be Demolished



India faced a suffocating defeat to South Africa in the T20 World Cup knockout game last night at the famous Ahmedabad cricket Stadium, and this has resulted in several memes and trolls.Indian cricket fans are once again heartbroken and this time they are dealing with it through jokes and memes. India had already suffered a painful loss at the ICC Cricket World Cup 2023 final against the Australia national cricket team at the Narendra Modi Stadium. That defeat still hurts many fans. Now, after losing an important ICC knockout match to the South Africa national cricket team at the same stadium, emotions have exploded again.Instead of only criticising the players, many fans have started joking about the stadium itself. Social media is full of funny posts calling the Ahmedabad ground unlucky or even cursed for Indian cricket. Some users are sarcastically saying the stadium should be demolished for the good of the team. Of course, these comments are not serious. They are simply emotional reactions mixed with humour. Memes comparing the two big losses at the same venue are going viral. Many fans are saying that whenever India plays a crucial match there, something goes wrong. Others are sharing dramatic jokes like performing rituals to remove the curse.While the team will focus on improving performance, fans are coping in their own way through comedy. For now, the stadium has become the main target of online teasing rather than just the players.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# టీమిండియాలో పాపాల భైరవుడు




టీ20 వరల్డ్ కప్ లో భారత్ విజయాల పరంపరకు బ్రేక్ పడింది. ఆదివారం రాత్రి అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయం పాలైంది. 76 పరుగుల తేడాతో ఓటమి టోర్నమెంట్ చరిత్రలో భారత్‌కు అతిపెద్ద పరాజయం రికార్డును నమోదు చేసింది. ఈ ఓటమి తర్వాత టీమిండియా సెమీ ఫైనల్స్ అవకాశాలు దాదాపుగా సన్నగిల్లాయి. దాదాపు ద్వారాలు మూసుకుపోయాయి.మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లో 63 పరుగులు చేసి కీలక పాత్ర పోషించాడు. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా బ్యాటింగ్ ఆది నుంచీ తడబడింది. పూర్తి ఓవర్లు కూడా ఆడకుండా చేతులెత్తేసిందంటే సఫారీల బౌలింగ్ పదును ఏ స్థాయంలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 18.5 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో టీ20 ప్రపంచ కప్ లో భారత్‌కు సెమీఫైనల్ చేరే మార్గం కఠినంగా మారింది.ఈ మ్యాచ్ లో వాషింగ్టన్ సుందర్ నిరాశపరచడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆల్ రౌండర్, వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ స్థానంలో అతన్ని చివరి నిమిషంలో తుదిజట్టులోకి వచ్చాడు. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయాడు. తొలుత బౌలింగ్ లో ఆ తర్వాత బ్యాటింగ్ లో నిరాశపరిచాడు. ఇది- హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పీకకు చుట్టుకుంది. అతను విమర్శల పాలవుతున్నాడు. అక్షర్ పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేయాలనే వ్యూహాత్మక నిర్ణయం జట్టు కూర్పు, వ్యూహాలపై తీవ్ర చర్చకు దారితీసింది.బ్యాటింగ్‌లో అయిదో స్థానంలో దిగిన వాషింగ్టన్ సుందర్ 11 బంతుల్లో 11 పరుగులు చేశాడు. అంతకుముందు తన రెండు ఓవర్ల బౌలింగ్‌లో వికెట్ తీయకుండా 17 పరుగులు సమర్పించుకున్నాడు. సుందర్ ఎంపిక వ్యూహాత్మక నిర్ణయమని సూర్యకుమార్ యాదవ్ ముందుగానే ఒప్పుకొన్నాడు కూడా. టాస్ వద్దే ఈ విషయం చెప్పాడు. అక్షర్ పటేల్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్ ను తీసుకోవడం వ్యూహాత్మక నిర్ణయం మాత్రమే పేర్కొన్నాడు.అక్షర్ స్థానంలో సుందర్ ఎంపిక వ్యూహాత్మక అంచనాతో జరిగింది. దక్షిణాఫ్రికా టాప్ 5లో ముగ్గురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. అక్షర్ ఎడమచేతి వాటం స్పిన్నర్ కావడంతో ప్రొటీస్ బ్యాటర్లు అతడిని సులువుగా ఎదుర్కోవచ్చని భావించారు. ఈ లెఫ్ట్ హ్యాండర్లపై వాషింగ్టన్ సుందర్ రాణిస్తాడని అనుకున్నారు. సుందర్ ను సమర్థవంతంగా వినియోగించుకోలేకపోయాడు సూర్యకుమార్ యాదవ్. సుందర్‌ను ఏడో ఓవర్‌లో దించాడు. ఆ ఓవర్‌లో బ్రెవిస్, మిల్లర్ 11 పరుగులు రాబట్టారు.తదుపరి ఓవర్‌లోనే వరుణ్ చక్రవర్తిని బౌలింగ్‌కు దించగా, అతను కూడా బ్యాటర్లకు 17 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇరువైపుల నుంచి పరుగుల వరద పారుతున్నా సుందర్‌ను 14వ ఓవర్ వరకు తిరిగి బౌలింగ్‌కు తీసుకురాలేదు. ఆ ఓవర్‌లో అతను ఆరు పరుగులు ఇచ్చిన తర్వాత, మళ్లీ బౌలింగ్ చేయించలేదు. సుందర్ ప్రయోగం పూర్తిగా విఫలం కావడంతో అభిమానులు గంభీర్, జట్టు యాజమాన్యంపై మండిపడుతున్నారు.

## పాకిస్తాన్ కే సెమీస్ ఛాన్స్- భారత్ ద్వారాలు మూసుకుపోయాయ్: అదొక్కటే చిట్టచివరి ఆశ

టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్ విజయాల పరంపరకు బ్రేక్ పడింది. ఆదివారం రాత్రి అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయం పాలైంది. 76 పరుగుల తేడాతో ఓటమి టోర్నమెంట్ చరిత్రలో భారత్‌కు అతిపెద్ద పరాజయం రికార్డును నమోదు చేసింది. ఈ ఓటమి తర్వాత టీమిండియా సెమీ ఫైనల్స్ అవకాశాలు దాదాపుగా సన్నగిల్లాయి. దాదాపు ద్వారాలు మూసుకుపోయాయి.మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లో 63 పరుగులు చేసి కీలక పాత్ర పోషించాడు. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా బ్యాటింగ్ ఆది నుంచీ తడబడింది. పూర్తి ఓవర్లు కూడా ఆడకుండా చేతులెత్తేసిందంటే సఫారీల బౌలింగ్ పదును ఏ స్థాయంలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 18.5 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్‌కు సెమీఫైనల్ చేరే మార్గం కఠినంగా మారింది.పాకిస్తాన్, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు కథను మలుపు తిప్పగా, భారత్‌పై దక్షిణాఫ్రికా సాధించిన విజయం మొత్తం సమీకరణాలను మార్చివేసింది. టీ20 ప్రపంచ కప్‌లో గత 12 మ్యాచ్‌లలో అజేయంగా నిలిచిన టీమిండియా, ఒక్క ఓటమి కారణంగా సెమీఫైనల్స్‌కు దూరమయ్యే ప్రమాదంలో పడింది. ఈ ఓటమి భారత్ టైటిల్‌ను నిలబెట్టుకునే ఆశలను చెల్లాచెదురు చేయవచ్చు.సూపర్ 8 ఫార్మాట్ ప్రకారం.. ప్రతి గ్రూప్‌లోని నాలుగు జట్లు మిగిలిన మూడు ప్రత్యర్థులతో ఒక్కో మ్యాచ్ ఆడతాయి. గెలుపొందిన జట్టుకు 2 పాయింట్లు, ఫలితం తేలని మ్యాచ్‌లకు 1 పాయింట్, ఓటమికి 0 పాయింట్లు కేటాయిస్తారు. పాయింట్లు సమానంగా ఉంటే, నెట్ రన్ రేట్ ఆధారంగా సెమీఫైనల్ బెర్తులు నిర్ణయిస్తారు.ప్రస్తుతం సూపర్ 8లోని గ్రూప్ 1 పరిస్థితిని పరిశీలిస్తే దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో విజయం సాధించి 2 పాయింట్లు మరియు ం3.800 నెట్ రన్ రేట్‌తో ఉంది. భారత్ ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉంది. భారత్ ఖాతాలో 0 పాయింట్లు ఉన్నాయి. నెట్ రన్ రేట్ -3.800కి పడిపోయింది. ఈ గ్రూప్ నుండి రెండు జట్లకు మాత్రమే సెమీ ఫైనల్ బెర్తులు లభిస్తాయి. భారత్ తమ తదుపరి రెండు మ్యాచ్‌లూ - జింబాబ్వే, వెస్టిండీస్‌తో - భారీ తేడాతో గెలవాలి. ఇతర జట్ల రన్ రేట్ కూడా భారత్‌కు అనుకూలంగా ఉండాలి.మూడు జట్లు రెండేసి విజయాలను సాధిస్తే, రన్ రేట్ నిర్ణయాత్మకం అవుతుంది. అటువంటి పరిస్థితుల్లో భారత్ ప్రస్తుత చెత్త నెట్ రన్ రేట్ తీవ్ర నష్టం కలిగించవచ్చు. సూపర్-8 గ్రూప్ 2లో ఇంగ్లాండ్ తొలి మ్యాచ్ విజయం తర్వాత 2 పాయింట్లు, ం2.550 నెట్ రన్ రేట్‌తో అగ్రస్థానంలో ఉంది. పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం తేలక ఇరు జట్లకు చెరో పాయింట్, 0.000 నెట్ రన్ రేట్ లభించాయి. శ్రీలంక మొదటి మ్యాచ్‌లో ఓటమి పాలై 0 పాయింట్లు, -2.550 నెట్ రన్ రేట్‌తో నాలుగో స్థానంలో ఉంది.

# సర్దార్ 2 సాహసానికి మాళవిక సవాల్



ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మోహనన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక మోహనన్, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమలో ప్రారంభమైన ఆమె ప్రయాణం, తమిళం, తెలుగు భాషల్లో విస్తరించి ఇప్పుడు పాన్ సౌత్ స్థాయికి చేరుకుంది. గ్లామర్ రోల్స్‌కే పరిమితం కాకుండా, సవాళ్లతో కూడిన పాత్రలను ఎంచుకోవడంలో ఆమె చూపిస్తున్న ధైర్యం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.ప్రస్తుతం మాళవిక నటిస్తున్న సర్దార్2లో తన పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో ఆమెకు కొన్ని కూల్, ఛాలెంజింగ్ సీన్స్ ఉన్నాయని స్వయంగా మాళవికనే వెల్లడించారు. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్‌లు ప్రేక్షకుల నరాలు కదిలేలా ఉంటాయని, వాటి కోసం ఎంతో శ్రమించాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా హీరోలకే పరిమితమయ్యే హై ఆక్టేన్ సీన్స్ లో తాను భాగమవడం తనకు కొత్త అనుభవమని చెప్పారు.సర్దార్2 మూవీలో తన క్యారెక్టర్ గత సినిమాల కంటే భిన్నంగా ఉండబోతుందని మాళవిక స్పష్టం చేశారు. ఈ మూవీలో శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా సిద్ధమవాల్సిన సీన్స్ ఉన్నాయని, యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నట్లు ఆమె తెలిపారు. భారీ సెటప్‌ల మధ్య, టెక్నికల్‌గా కఠినమైన సీన్స్ లో నటించడం తనకొక పెద్ద సవాలుగా అనిపించిందని.. అయినప్పటికీ ఆ కష్టానికి ఫలితం తెరపై కనిపిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు మాళవిక.గ్లామర్‌కు మాత్రమే పరిమితమవకుండా ఎక్స్‌పెరిమెంటల్ క్యారెక్టర్లు చేయడమంటే తనకు ఇష్టమని, ప్రయోగాత్మక పాత్రలు చేసి ఆడియన్స్ ను ఆకట్టుకోవడమే తన టార్గెట్ అని ఆమె చెప్తున్నారు. మాళవిక చెప్తున్న దాన్ని బట్టి చూస్తుంటే సర్దార్2 లో తన పాత్ర ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కార్తీ హీరోగా తెరకెక్కుతున్న సర్దార్2 కు పి.ఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తుండగా, 2022లో వచ్చిన సక్సెస్‌ఫుల్ మూవీ సర్దార్ కు సీక్వెల్ గా ఇది తెరకెక్కుతుంది. ప్రస్తుతం విజయ్ సేతుపతితో పాకెట్ నావెల్ మూవీతో పాటూ పలు సినిమాలతో బిజీగా ఉన్న మాళవిక దృష్టి ప్రస్తుతం సర్దార్2 పైనే ఉందని తెలుస్తోంది. తానెంతో కష్టపడి చేసిన యాక్షన్ సీన్స్ ను ఆడియన్స్ ఎలా స్వీకరిస్తారో అని తెలుసుకోవడానికి మాళవిక చాలా ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తున్నట్టు చెప్పారు.

# ఫిలింఫేర్ అవార్డ్స్ 2026: అవార్డ్స్ తోనే కాదు గ్లామర్ లుక్ లో అదరగొట్టేసిన భామలు!



కొచ్చి వేదికగా జరిగిన ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుక కళ్లు మిరుమిట్లు గొలిపే గ్లామర్‌తో మెరిసిపోయింది. మన దక్షిణాది తారలు కేవలం నటనతోనే కాదు, రెడ్ కార్పెట్ పై తమ ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ట్రెడిషనల్ చీరల నుండి మోడ్రన్ గౌన్ల వరకు ప్రతి లుక్ ఒక అద్భుతమే! అభిమానుల కేరింతలు, తారల మెరుపుల మధ్య ఈ రాత్రి సినీ చరిత్రలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.ఈ వేడుకలో అందరి కళ్లు చందమామ కాజల్ అగర్వాల్ పైనే పడ్డాయి. గ్రీన్ అండ్ బీజ్ కలర్ షిమ్మర్ గౌన్‌లో, థై-హై స్లిట్ కట్‌తో కాజల్ ఒక గ్లామర్ దేవతలా కనిపించింది. తన హెయిర్ స్టైల్ దగ్గర నుంచి నెక్ డిజైన్ వరకు అంతా పక్కా క్లాసీగా ప్లాన్ చేసుకుంది.మన అందరి ఫేవరెట్ సాయి పల్లవి ఎప్పటిలాగే తన సింప్లిసిటీతో మనసు గెలుచుకుంది. ఇక తెల్లటి ముత్యాల డిజైన్ ఉన్న అనార్కలీ సూట్‌లో, ఆ చిలిపి నవ్వుతో ఆమె వేదికపైకి రాగానే ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. రికార్డు స్థాయిలో అవార్డులు అందుకునే సాయి పల్లవి, ఈసారి కూడా తన మార్క్ చూపించింది.ఈ ఏడాది ఫిలింఫేర్ వేడుకలో ప్రత్యేక ఆకర్షణ నివేదా థామస్. నలుపు రంగు గోల్డెన్ బోర్డర్ చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపించింది. '35 చిన్న కథ కాదు' సినిమాలో తన అద్భుత నటనకు గానూ ఉత్తమ నటి (ఫీమేల్) అవార్డును గెలుచుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక ఈ సంతోష సమయంలో ఆమె తన సోదరుడు, నటుడు నిఖిల్ థామస్‌తో కలిసి వేడుకకు రావడం విశేషం. "నువ్వు కష్టపడ్డావు, నమ్మావు, ఈరోజు గెలిచావు.. ఈ ప్రపంచం నిన్ను ఈరోజు సెలబ్రేట్ చేసుకుంటోంది కానీ నువ్వు ఎంత స్పెషలో నాకు ఎప్పుడూ తెలుసు" అంటూ నిఖిల్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ నెటిజన్ల మనసు గెలుచుకుంది.ఆనంద్ దేవరకొండ సరసన 'గం గం గణేషా' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది, మొదటి సినిమాతోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా కొచ్చిలో జరిగిన ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుకలో ఈ ముద్దుగుమ్మను అదృష్టం వరించింది. తన ప్రతిభకు గుర్తింపుగా 'బెస్ట్ డెబ్యూ హీరోయిన్' (ఉత్తమ పరిచయ నటి) అవార్డును అందుకుని స్టేజ్ పైన మెరిసిపోయింది.మొత్తానికి కొచ్చిలో జరిగిన ఈ ఫిలింఫేర్ అవార్డ్స్ ఈవెంట్ కేవలం సినిమా విజేతలను ప్రకటించే వేదికగానే కాకుండా, ఒక భారీ ఫ్యాషన్ పరేడ్‌లా సాగింది. సౌత్ సినిమాలోని టాప్ సెలబ్రిటీలందరూ ఒకే చోట చేరడంతో సందడి మామూలుగా లేదు. ఫ్యాషన్ విషయంలో ఎక్కడా తగ్గకుండా తారలు వేసిన అడుగులు, గెలుచుకున్న అవార్డులు ఈ వేడుకను అన్-ఫర్గెటబుల్ చేసేశాయి. సినిమాల మీద ప్రేమ, ఫ్యాషన్ మీద మక్కువ ఉన్న వారికి ఈ రాత్రి నిజంగా ఒక ఐ-ఫీస్ట్ (కన్నులవిందు) అనే చెప్పాలి.

# అందుకే పుట్టానేమో అనిపిస్తుంది



అలియా భట్ మొదటి సారి బ్రిటీష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ స్టేజ్ పై అడుగుపెట్టి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఫిబ్రవరి 22న లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో జరిగిన ఈ అంతర్జాతీయ వేడుకలో ఆమె బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ది ఇంగ్లిష్ లాంగ్వేజ్ విభాగానికి ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. ముంబై నుంచి నేరుగా లండన్‌కు చేరుకున్న అలియా, 30ల్లో జెట్ ల్యాగ్ మరింతగా ప్రభావం చూపుతుందని సరదాగా చెప్పినప్పటికీ, రెడ్ కార్పెట్‌పై మాత్రం అలసటకు ఎలాంటి ఆనవాళ్లను కనిపించనీయలేదు.కస్టమ్ గుచ్చి గౌన్‌లో అలియా ఓల్డ్ హాలీవుడ్ గ్లామర్‌ను గుర్తు చేశారు. హాలీవుడ్ లెజెండ్ మార్లిన్ మన్రో ధరించిన సిల్వర్ గౌన్ నుంచి ఇన్‌స్పైర్ అయిన ఈ లుక్‌కు స్పెషల్ గా షీర్‌లింగ్ ర్యాప్ జతచేసినట్టు తెలిపారు. ట్యూల్ ఫ్యాబ్రిక్‌పై సిల్వర్ సీక్విన్స్, మైక్రోబీడ్స్‌తో రూపొందించిన హాల్టర్ నెక్ డ్రెస్ అలియాకు సినిమాటిక్ గ్లోని అందించగా, ప్రెజెంటర్‌గా గ్లామరస్ ఉండాలి, కానీ అతి కాకూడదు. లుక్ ఎలిగెంట్‌గా, లైట్‌గా ఉండాలని అనుకున్నట్టు ఆమె పేర్కొన్నారు.గుచ్చీ తొలి భారతీయ గ్లోబల్ అంబాసిడర్‌గా క్రియేటివ్ ప్రాసెస్ లో భాగమవడం తనకు గర్వకారణమని అలియా ఈ సందర్భంగా వెల్లడించారు. గతేడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ క్లోజింగ్ ఈవెంట్ లో గుచ్చీ హిస్టరీలో తొలి బెస్పోక్ లెహెంగా ధరించడం కూడా ఆమె స్టైల్ స్టేట్‌మెంట్‌గా నిలిచింది. 2012లో రిలీజైన స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ మూవీతో బాలీవుడ్‌లో కెరీర్ ను స్టార్ట్ చేసిన అలియా, దశాబ్దానికి పైగా స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే సినిమాల్లోకి రావాలనేది తన కల అని, సినిమాల్లో నటించడానికే పుట్టానేమో అనిపిస్తుందని, కెమెరా ముందు నిలబడిన ప్రతిసారీ తనకు కొత్త ఉత్సాహం వస్తుందని, ఈ ఇండస్ట్రీలో భాగమవడం ఒక వరమని చెప్పారు. సినిమా అనుభవానికి భాష అడ్డంకి కాదని చెప్పిన అలియా, ఎమోషన్సే కథను ముందుకు నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పర్సనల్ లైఫ్ పై కూడా అలియా స్పందించి మాట్లాడారు. తన కుమార్తె రాహా తనకు స్ఫూర్తినిస్తోందని, తన సాంగ్స్ కు రాహా డ్యాన్స్ చేస్తుంటే ఎంతో ఆనందం కలుగుతుందని అలియా చెప్పారు. ప్రతి పెద్ద ఈవెంట్ తర్వాత తన టీమ్‌తో కలిసి డిన్నర్‌కు వెళ్లడం తన సంప్రదాయమని, అందరితో కూర్చొని నవ్వుతూ మంచి భోజనం చేస్తేనే తాను బెస్ట్‌గా కనిపిస్తానని అలియా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మణిపురి మూవీ బూంగ్ బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్ కేటగిరీలో అవార్డును సొంతం చేసుకోగా, ఆ సినిమా డైరెక్టర్ లక్ష్మీ ప్రియదేవి కూడా ఈ ఈవెంట్ కు హాజరయ్యారు. మొత్తంగా బాఫ్టా స్టేజ్ పై అలియా తన ఫ్యాషన్, భావోద్వేగం, భారతీయ సినీ ప్రతిష్ట.. ఈ మూడింటి సమ్మేళనంగా నిలిచారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM